నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం
3 నవంబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



దేశంలో టమాటాలు, కూరగాయలు మాత్రమే కాదు ఉల్లిపాయలు కూడా మంట పుట్టిస్తున్నాయి. గత నాలుగు రోజుల్లో ఉల్లిపాయల ధరలు పెరిగాయి. కిలో రూ.15 నుండి రూ.20 పలికిన ఉల్లి ధరలు నేడు రూ.45 చేరుకున్నాయి. నాలుగు రోజుల్లోనే ఉల్లిపాయల ధరలు రూ.20 పెరగడం సామాన్యులకు కన్నీరు తెప్పిస్తోంది. అసలు ఉల్లిపాయల ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? ఎంత వరకు పెరిగే అవకాశం ఉంది? కేంద్ర వర్గాలు ఏం చెబుతున్నాయి? తెలుసుకుందాం.

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

# కన్నీళ్లు తెప్పిస్తున్న ఉల్లి..!!

టమాటాలు 120 రూపాయలకు చేరిన చేదు వార్త మరిచిపోకముందే ఉల్లిపాయల ధరల మోత మోగిపోతుంది. దీంతో సామాన్యులకుకన్నీరు తెప్పిస్తోంది.. ప్రతిరోజు మనం వంటకు ఉపయోగించే ఉల్లిపాయల ధరలు కూడా పెరగడం ప్రస్తుతం ఇబ్బందికర పరిణామంగానే భావించాలి. ఉల్లిపాయల

- ఉల్లిధర సెంచరీ కొడుతుందా?.
- ఉల్లి ధరల పెరుగుదలకు కారణాలివే..

హోల్ సేల్ మార్కెట్లో ధర 25 శాతం పెరిగిన పరిస్థితి కనిపిస్తుంది. అనేక మార్కెట్లలో క్వింటాలు ఉల్లిపాయ ధర 13 వందల రూపాయలకు చేరుకుంది. రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో ఈ సంవత్సరం ఉల్లిపాయల పంట బాగా పండింది. ఫిబ్రవరి నెల చివర్లో విపరీతంగా ధరలు పడిపోయి ఉల్లిపాయలను కిలో రూపాయి, రెండు రూపాయలకు అమ్ముకోవాల్సి వచ్చింది. అప్పుడు రైతులు ఉల్లిపాయలను రవాణా మిగతా 3వ పేజీలో

## ప్రతి కుటుంబానికి
# వైసీపీతోనే మేలు

- వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు వైద్య సేవలు
- సంక్షేమ పథకాలు సృష్టికర్త జగన్ మాత్రమే



దీపావళి బాణసంచా దుకాణాల ఏర్పాటు పై జాగ్రత్తలు తీసుకోవాలి 3 లో



**వినుకొండ మేజర్ న్యూస్**

ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుంది కాబట్టే వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు అభిమానిస్తున్నారని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. పట్టణంలోని 30వ వార్డులో జరిగిన గడపగడపకూ ప్రభుత్వం కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులతో కలసి శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, ఎక్కువగా పేద, మధ్యతరగతి ప్రజలు జీవించే ఈ వార్డులో ప్రజలందరూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తాము ఎంతో సంతోషంగా ఉన్నామన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి పేదలందరికీ సంక్షేమం, అభివృద్ధి అందాలనే ఉద్దేశ్యంతో పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఇప్పటికీ రాష్ట్రంలో రెండు లక్షల ముప్పది ఒక్క వేల కోట్ల రూపాయలు ప్రజలకు సంక్షేమం రూపంలో అందిందన్నారు. దివంగత మహానేత డాక్టరు వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీ, 108, పేద విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేకపోయారని విమర్శించారు. ఇంటింటికీ తిరుగుతుంటే అమ్మ ఒడి, ఆసరా, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, మిగతా 3వ పేజీలో

## సామాజిక సాధికార యాత్రను
# జయప్రదం చేయండి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

"నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీలతో పాటు అగ్రవర్ణాలలోని పేదలు సైతం అభివృద్ధి చెందినప్పుడే సమాజం కళకళలాడుతూ ఉంటుంది. సమసమాజం నిర్మితమవుతుంది" అన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ సత్ సంకల్ప బలమే సామాజిక సాధికార యాత్రగా జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము) అభివర్ణించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సామాజిక సాధికార యాత్ర ఈనెల 4వ తేదీన గుంటూరు చేరుకుంటుంది. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలోని మాయాబజార్ సెంటర్‌లో జరుపతలపెట్టిన భారీ బహిరంగసభ ఏర్పాట్లను స్థానిక వైసీపీ నేత నూరి ఫాతిమా, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, మిగతా 3వ పేజీలో



- జీడీసీసీబీ ఛైర్మన్ లాలుపురం రాము
- జగనన్నకు మళ్ళీ పట్టం కట్టండి
- వైసీపీ నేత నూరి ఫాతిమా
- 4న గుంటూరు తూర్పులో భారీ బహిరంగసభ

## అయ్యప్ప మాలదారులకు సద్ది ప్రారంభించిన యెనుము

### నీలకంటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మురళీధర్ రెడ్డి



గురజాల, మేజర్ న్యూస్ : గురజాల మండలంలోని గోగులపాడు గ్రామంలోని శ్రీ నీలకంటేశ్వర స్వామి వారిని వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు ఏర్పాటుచేసిన 41 రోజుల అన్నదాన (సద్ది ) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్వాములకు ప్రతి ఏడాది సద్ది కార్యకమాన్ని ఏర్పాటు చేయడం అభినందనలనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోగులపాడు సర్పంచ్ నంద్యాల రామిరెడ్డి పాల్గొన్నారు.

## చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాలు అందజేత



గురజాల, మేజర్ న్యూస్ : గురజాల పట్టణజలొ అనారోగ్యంతో బాధపడు తున్న వారికీ చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక సహాయాలు అందజేశారు. అనారోగ్యంతో భాధపడుతున్న మాదరాజు గురవయ్య, మాదరాజు ప్రసాద్ ఇరువురికి డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికైన బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థినిలు



విజయపురిసౌత్,మేజర్ న్యూస్: నాగార్జునసాగర్ విజయపురి సౌత్ లో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గులకల కళాశాల విద్యార్థినిలు ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో గత నెల 30న అమరావతిలో నిర్వహించిన కోకో పోటీల్లో ఆర్. అంజలి భాయ్, ఏ. ఝాన్సీ గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మేరీ మంజుల గురువారం తెలిపారు. అలాగే ఉమ్మడి అనంతపురం జిల్లా చిగిజర్ల లో గత నెల 28 నుంచి 30 వరకు జరిగిన జూడో అండర్ 19 పోటీల్లో 38 కేజీల విభాగంలో ఎం. పుష్పలత, సిల్వర్ మెడల్ 63 కేజీల విభాగంలో కే. ప్రియాంక, 70 కేజీల విభాగంలో ఎం. దీపిక బ్రాంచ్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పోటీలో గెలుపొందిన విద్యార్థినిలు రాష్ట్ర రాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీయులను ప్రిన్సిపల్ మేరీ మంజుల వైస్ ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, పిడి మహబూబి, పిఈటి నసీమ ఉపాధ్యాయులు చెంచులక్ష్మి, పుష్పలత అభినందించారు.

## సయ్యద్ వారి ఇంట వివాహ వేడుకల్లో యువ నేత డాక్టర్ కోడెల శివరామ్



సత్తెనపల్లి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ నాయకుడు ఇంట వివాహ వేడుకల్లో సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం పాల్గొన్నారు. సత్తెనపల్లిలోని అచ్చంపేట అడ్డరోడ్డు కంబాలబావి సెంటర్ కు చెందిన పార్టీ నాయకుడు కోడెల కుటుంబానికి ఆప్తులు సయ్యద్ ఖాసిం (రాంబో బుడే), సయ్యద్ బాజీబీల కుమార్తె సయ్యద్ సాదియా, షేక్ ఖాసిం సైదాల వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. బంధుమిత్రుల ఆహ్వానం మేరకు కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం నూతన వధూవరులను మనస్పూ ర్తిగా ఆశీర్వదించి భవిష్యత్తులో అన్యోన్యంగా జీవించాలని దీవించారు. తమ ఇంట జరిగిన ఈ కార్యక్రమానికి తమ అభిమాన నాయకుని కుమారుడు యువనేత డాక్టర్ కోడెల శివరాం రాకపట్ల ముస్లిం మైనారిటీ సోదరులు హర్షం వ్యక్తం చేస్తూ సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సత్తెనపల్లి వజ్రం చిత్రకారుడు వజ్రగిరి జస్టిస్



సత్తెనపల్లి,మేజర్ న్యూస్: సత్తెనపల్లి వజ్రం వజ్రగిరి జస్టిస్ అని ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య అన్నారు. సత్తెనపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు, 46 జాతీయ అవార్డులు, 6 అంతర్జాతీయ అవార్డులు పొందిన వజ్రగిరి జస్టిస్ కు ఉషోదయ కళాపరిషత్ మరియు రోటరీ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి సంయుక్త ఆధ్వర్యంలో పిన్నమనేని పాములయ్య నివాసంలో బుధవారం ఘన సన్మానం జరిగింది. ఈ సందర్బంగా జరిగిన అభి నందనల సభకు పిన్నమనేని పాములయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎంత ఎదిగిన ఒదిగి ఒదిగి ఉండే ప్రముఖ చిత్రకారుడు వజ్రగిరి జస్టిస్ జాతీయ, అంతర్జాతీ య స్థాయికి ఎదగడం సత్తెనపల్లి ప్రజానికం, ప్రముఖులు, కళాకారులందకి గర్వకారణంగా ఉందని అన్నారు. జస్టిస్ వేసే చిత్రలేఖనాలు అర్థ వంతంగానూ, ఆదర్శవంతంగానూ, సమాజాన్ని ఆలోచింపజేసే విధంగా ఉన్నాయని అన్నారు. సత్తెనపల్లి ఖ్యాతి ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లిన ఘనత జస్టిస్ కె ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు, రంగస్థలం నటులు కవులు రచయితలు పాల్గొని జస్టిస్ కు పూలమాలలు దృశ్యాలువాలతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 46 జాతీయ,6 అంతర్జాతీయ అవార్డులు పొందిన జస్టిస్ వేసిన చిత్రలేఖనాల వెనుక ఎంతో కృషి, పట్టుదల ఉన్నదని అన్నారు. వివిధ సందర్భాలలో ఆయన చిత్రలేఖనాలను ప్రదర్శించిన సందర్భాలను ఆయన చేసిన కృషిని కొనియాడారు. సందర్భంగా సన్మాన గ్రహీత వజ్రగిరి జస్టిస్ మాట్లాడుతూ ఆయన తల్లిదండ్రులను స్మరించుకున్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు తాను వేసిన చిత్రలేఖనాలు అర్థ వంతమైనవి, ఆలోచింపజేసేవే వేశానని, అర్థరహిత మైనవి,అర్ధనగ్న చిత్రాలను వేయనని అన్నారు. ఏ చిత్రకారుడు వేసే చిత్రాలైన సమాజాన్ని ఆలోచింపజేసే విధంగా ఉండాలని అన్నారు. ఇకముందు కూడా అలాంటి చిత్రాలనే వేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి పట్టణ ప్రముఖులు రోటరీ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి జోనల్ చైర్మన్ బెల్లం కొండ నాగసాయి ప్రసాద్, రంగస్థలం నటులు సీతారామయ్య, రాంబాబు,మాతంగి సాంబశివరావు, రచయిత కె ఆంథోనీ, ప్రముఖ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు యిర్మీయా, సిఐటియు నాయకులు ఆర్ పురుషోత్తం, సిద్ధార్థ శ్రీనివాసరావు,ఆర్టిస్టు నందిగం నాగయ్య, వి ప్రభాకరు, రిటైర్డ్ ఉద్యోగి ప్రసాద్, న్యాయవాది గుమ్మస్తాలు రామకోటయ్య,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి జనసేన కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు



సత్తెనపల్లి,మేజర్ న్యూస్: జనసేన నాయకులు బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో జరుగుతున్న జనసేన- తెలుగుదేశం సంకల్ప యాత్రను పోలీసులు అడ్డుకున్నారు. ఈ దీక్షలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు తదితరులు పాల్గొన్నా రు. గతంలో జరిగిన పవన్ కళ్యాణ్ సభ విజయవంతం అయితే నియోజక వర్గంలో పాదయాత్ర చేస్తానని అను కున్న మొక్కులో భాగంగా పాదయాత్రకు అనుమతి అడిగామని బొర్రా పేర్కొన్నారు.అనుమతి ఇచ్చినట్టే ఇచ్చి అడుగడుగునా పాదయాత్ర ను అడ్డు కోవడం హేయమైన చర్య అని ఆరోపించారు. ఆరుగురికి పర్మిషన్ ఇచ్చారు. ఇద్దరు, ముగ్గురుతో పాదయాత్ర చేస్తుంటే కూడా పోలీసులు అడ్డు కోవడం దుర్మార్గమైన చర్య. గర్నెపూడి ఆంజనేయ స్వామి ఆలయం నుండి చేజర్ల కపోతేశ్వర ఆలయం వరకు శాంతియుతంగా సాగే ఈ యాత్రకు అనుమతి ఇవ్వాలని సత్తెనపల్లి జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యుడు బత్తుల కేశవ, చిలకా పూర్ణ, ముప్పాళ్ల మండల ఉపాధ్యక్షులు గౌస్, నకరికల్లు ఉపాధ్యక్షులు రఫీ,టీడీపీ నాయకులు యర్ర వెంకటేశ్వర్లు, మరియు జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సమాధుల పండుగ



రెంటచింతల మేజర్ న్యూస్ : మృతి చెందిన తమ కుటుంబీకుల ఆత్మకు శాంతి కలగాలని మండల కేంద్రమైన రెంటచింతలలో క్రైస్తవులు సమస్త పరిశుద్ధ ఆత్మల పండుగ దినోత్సవాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.సమాధుల దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేయడం ద్వారా గతించిన పూర్వీకుల ఆత్మలకు శాంతి కలుగుతుందని క్రైస్తవుల విశ్వాసం. ప్రపంచవ్యాప్తంగా క్యాథలిక్‌లు ఈ సమాధుల పండుగను జరుపుకుంటారు. స్థానిక కానుక మాత దేవాలయం ప్రాంగణం సమీపంలోని క్రైస్తవ స్మశాన వాటికలోని తమ పూర్వీకుల సమాధులను శుభ్రం చేసి రంగులు వేసి వివిధ రకాల పూలతో అలంకరించారు. సమాధుల వద్దకు వెళ్ళి తమ వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులును వెలిగించి ప్రార్థించారు.సాయంత్రం కుటుంబ సభ్యులంతా సమాధుల వద్దకు చేరుకుని అక్కడే గడపటం ఆనవాయితీగా వస్తోంది. సమాధుల వద్ద పండుగ జరుపుకుంటే తమ వారితో కలిసి ఉన్నామన్న భావన కలుగుతుందని చెబుతారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాల్లో స్థిరపడినవారు ఇక్కడికి చేరుకుని చిన్న,పెద్ద తేడా లేకుండా అందరూ తమ కుటుంబీకుల సమాధుల వద్ద నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, చనిపోయిన వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. తమ పూర్వీకులు లేనిదే తాము లేమని పండుగ నాడు వారిని స్మరించుకోవటం,గౌరవించడం పండుగ పరమార్థంతో పూర్వీకులను పూజించే సంస్కృతీ సంప్రదాయాలు పాటించే క్రైస్తవ ఆచారం ఆదర్శప్రాయం. విచారణ గురువులు వై ఎల్ మర్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో విచారణ గురువులు అగస్టీన్,ఎలీషా రాజు,హృదయ రాజ్,ఏరువ బాలశౌరెడ్డి పలువురు కన్యాశ్రీలు, విశ్వాసులు పాల్గొన్నారు.

## వైద్యుడి హత్య కేసులో నిందితుడు అరెస్టు



**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :** కొత్తపేటకు చెందిన ఫిజియోథెరపిస్టు సీతారామాంజనేయులు గత నెల 29వ తేదీన హత్యకు గురైన కేసులో నిందితుడిని కొత్తపేట పోలీసులు అరెస్టు చేశారు. గురువారం ఏఎస్పీ షెల్కే, సీఐ అన్వర్ బాషాతో కలిసి నిందితుడి వివరాలు వెల్లడించారు. వైద్యుడు సీతారామాంజనేయులు గుంటూరువారి తోటలోని ఓ ఆసుపత్రిలో వైద్యుడిగా పనిచేస్తున్నారు. అదే ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్‌గా పనిచేస్తున్న ఓ యువతితో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. వారి ప్రేమ విషయం నచ్చని యువతి తండ్రి శ్రీనివాసరెడ్డి ఆమెను ఏడాది క్రితం విదేశాల్లో ఉన్నత చదువులకు పంపించారు. ఈ క్రమంలో సీతారామాంజనేయులు ఆ యువతిని గుంటూరుకు రావాలని ఒత్తిడి చేస్తున్న విషయం శ్రీనివాసరెడ్డికి తెలిసింది. ఉన్నత చదువులు పూర్తి చేసుకున్నాకే స్వదేశానికి తిరిగి రావాలని తన కుమార్తెను శ్రీనివాసరెడ్డి కోరారు. మరోవైపు సీతారామాంజనేయులు ఆ యువతిని పదే పదే ఒత్తిడి చేయడంతో.. గత నెల 29వ తేదీ రాత్రి శ్రీనివాసరెడ్డి.. సీతారామాంజనేయులు ఇంటికి వెళ్లాడు. ఇదే విషయమై శ్రీనివాసరెడ్డి, సీతారామాంజనేయులుకు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో కోపోద్రిక్తుడైన శ్రీనివాసరెడ్డి సుత్తి తీసుకుని సీతారామాంజనేయులు తలపై కొట్టి హతమార్చాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. 30వ తేదీ ఉదయం స్థానికులు తలుపులు తీసి చూడగా సీతారామాంజనేయులు విగతజీవిగా పడిఉండటంతో పోలీసులకు సమాచారమిచ్చారు. సీఐ అన్వర్ బాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు ఫిరంగిపురం సమీపంలో ఉన్నాడనే సమాచారం రావడంతో గురువారం అక్కడికి వెళ్లి అరెస్టు చేసినట్లు ఏఎస్పీ తెలిపారు.

## కన్నీళ్లు తెప్పిస్తున్న ఉల్లి..!!

(మొదటి పేజీ తరువాయి)

ఖర్చులు కూడా దండగ అవుతాయని రోడ్లపై పారబోసి వెళ్లారు. కానీ ఇప్పుడు ఉల్లిపాయల ధర మండిపోతుంది. ఉల్లిపాయల డిమాండ్ ఎక్కువగా ఉండటం, అందుకు తగ్గట్టుగా సప్లై లేకపోవడం, అకాల వర్షాల వల్ల ఉల్లి పంట దెబ్బతినడం, తగ్గిన దిగుబడి కారణంగా ప్రస్తుతం ఉల్లి ధరలు కూడా పెరుగుతున్నాయి. అయితే విపరీతంగా పెరుగుతున్న ధరలపై నియంత్రణ అవసరమని, ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సామాన్య, మధ్యతరగతి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక ముందు ముందు ఉల్లి ధర మరింత పెరిగే అవకాశముందని, ఉల్లి ధర సెంచరీ కొట్టినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వ అంచనాల ప్రకారం మాత్రమే కాకుండా మార్కెట్ వర్గాల అంచనా కూడా జులై నెల ఆఖరుకు ఉల్లిపాయల ధరలు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి ముందే ఉల్లిపాయలను కొని పెట్టుకుంటే మంచిదని పలువురు సలహా ఇస్తున్నారు.

## ప్రతి కుటుంబానికి వైసీపీతోనే మేలు

(మొదటి పేజీ తరువాయి)

యూనిఫారం, షూస్ వచ్చాయని ఎంతో సంతోషంగా పేదలు తెలియజేస్తున్నారన్నారు. ముస్లిం మైనారిటీ విద్యార్థుల కోసం గురుకుల పాఠశాల కాలేజీ, హాస్టల్ ఐదు యకరాల్లో నిర్మిస్తున్నామని, షాదీఖానాకు 50సెంట్లు భూమి ప్రభుత్వం కేటాయించిందన్నారు. అలాగే పట్టణ సమీపంలో ఎస్టీ హాస్టల్ మరియు పాఠశాల, కళాశాల నిర్మాణం నిమిత్తం ఐదు యకరాల్లో రూ.18కోట్లుతో నిర్మాణాలు ప్రారంభించామన్నారు. సుగాలీలు కల్యాణ మండపం, దేవాలయం నిర్మించుకునేందుకు 30సెంట్లు స్థలం ఇచ్చామని, దానికి సంబంధించి భూమి పూజ కార్యక్రమం కూడా పూర్తయిందన్నారు. మోటారు వర్కర్లు రోడ్డు పక్కన ఉండటాన్ని చూసి వారికి పది యకరాల స్థలం ఆటోనగర్‌కు కేటాయించామని, ఆరు యకరాలు లారీ స్టాండ్‌కు మంజూరు చేశామని తెలిపారు. వినుకొండ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతుంటే మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోర్టులకు వెళ్లి అడ్డుకోవటాన్ని దుష్ట ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబునాయుడు జైలు నుంచి మధ్యంతర బెయిల్‌పై బయటకు వస్తే టపాకాయలు కాల్చుకోవడం ఎందుకో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఏమీ చేయలేదు కాబట్టే ప్రజలు అడుగుతారనే భయంతో ముఖానికి ముసుగు వేసుకొని గ్రామాల్లో తిరుగుతున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసింది కాబట్టే ధైర్యంగా మరో అవకాశం ఇవ్వాలని కోరుతూ వారి దగ్గరికి వెళ్తున్నామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మీకు మంచి జరిగిందంటేనే మరో అవకాశం ఇవ్వాలని కోరడంలో తమకున్న ధైర్యం అర్థమవుతుందన్నారు. తమకు ఎంతో మేలు జరిగిందని ప్రజలు సాదరంగా తమను ఆహ్వానిస్తున్నారన్నారు. సింగరచెరువు అభివృద్ధి చేస్తుంటే జీవీ ఆంజనేయులు కోర్టుకు వెళ్లారని, రామలింగేశ్వర స్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు వేస్తుంటే దానిపై కోర్టుకు వెళ్లారని, ఎన్.ఎస్.పి. కాలనీలో 100 పడకల ఆసుపత్రి నిర్మిస్తుంటే దానిపై కోర్టుకు వెళ్లారని అయితే న్యాయస్థానాల్లో న్యాయమే గెలిచి తాము అభివృద్ధి పనులు కొనసాగించామన్నారు. నరగాయకుంట, సురేష్‌మహల్‌రోడ్డు విషయంలో కోర్టులో కేసులు నడుస్తున్నాయని త్వరలో వాటిల్లో కూడా గెలిచి పట్టణ అభివృద్ధిని మరింత పెద్దఎత్తున చేస్తామన్నారు. కార్యక్రమంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్లు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు చేరిన అనంతపురం సైకిల్ యాత్ర బృందానికి సంఘీభావం





- చంద్రబాబుకు తెలుగు యువత ఉండగా ఉంటుంది
- రావిపాటి సాయి కృష్ణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా అనంతపురం తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించిన సైకిల్ యాత్ర గురువారం సాయంత్రం గుంటూరు చేరుకుంది. ఈ సందర్భంగా అనంతపురం నుండి అమరావతికి ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్రతో గుంటూరు విచ్చేసిన రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షులు ఎమ్ ఎస్ రాజుకి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు, గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ , అర్బన్ అధ్యక్షులు డేగల ప్రభాకర్, పశ్చిమ తూర్పు టిడిపి ఇంచార్జ్ లు కోవెలమూడి రవీంద్ర, మొహమ్మద్ నసీర్, మద్దిరాల మ్యాని టీడీపీ యువత ఎస్సి నాయకులతో కలిసి సంఘీభావం తెలిపారు. గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ. ఈ సైకిల్ యాత్రలో పాల్గొని అనంతపురం నుంచి వచ్చిన సైకిల్ యాత్ర బృందానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సాయి కృష్ణ మాట్లాడుతూ తెలుగు యువతతో పాటు, వివిధ రంగారావు చెందిన యువతి యువకులు, చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తున్నారని, అదేవిధంగా మధ్యంతర బెయిల్ పై బాబు నాయుడు విడుదల కావడంతో పలువురు తెలుగుదేశం నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. వైకాపా అక్రమ అరెస్టులను, ప్రతిపక్షాలను ఇబ్బంది పెడుతున్న తీరుపై ఆయన ధ్వజమెత్తారు. తెలుగు యువత చంద్రబాబు నాయుడుకు అండగా ఉంటుందని ఆయన చెప్పారు. అనంతపురం యాత్ర బృందానికి సంఘీభావం తెలిపిన వారిలో పలువురు జిల్లా తెలుగుదేశం నాయకులు ఉన్నారు.

## దీపావళి బాణసంచా దుకాణాలపర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి
- అగ్నిమాపక, పోలీస్, కమర్షియల్ టాక్స్ అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నవంబర్ 12వ తేదీన జరుగనున్న దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా ప్రమాదాలు లేకుండా సురక్షితంగా, ప్రశాంతంగా ప్రజలు పండుగను జరుపుకునేందుకు అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ , డిఆర్ఓ కే. చంద్ర శేఖర రావు తో కలసి దీపావళి బాణసంచా విక్రయాలపై రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్, కమర్షియల్ టాక్స్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, దీపావళి బాణసంచా హెూల్ సేల్ దుకాణాదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో బాణసంచా హెూల్ సేల్ దుకాణాలలో, సరుకు నిల్వ చేసే గోడౌన్లలో నిబంధనల ప్రకారం చేపట్టాల్సిన రక్షణ చర్యలను రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్ అధికారులు తనిఖీలు నిర్వహించి వ్యాపారులకు అవసరమైన సూచనలు అందించాలన్నారు. గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థలతో పాటు తెనాలి, పొన్నూరు పట్టణాల్లోను, మండల కేంద్రాల్లో దీపావళి బాణసంచా తాత్కాలిక దుకాణాల ఏర్పాటుకు నివాస ప్రాంతాలకు దూరంగా ఉండే ఖాళీ స్థలాలను గుర్తించాలన్నారు. గ్రామాల్లో అనధికార బాణసంచా నిల్వలు లేకుండా రెవెన్యూ, పోలీస్ అధికారులను సమన్వయం చేసుకుంటూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తాత్కాలిక బాణసంచా దుకాణాల కోసం ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారికి సోమవారం లోపు దరఖాస్తు చేసుకుంటే పండుగకు నాలుగు రోజుల ముందే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అనుమతుల జారీకి గాను సింగల్ విండో పద్ధతిలో లైసెన్స్ ల కొరకు దరఖాస్తులు స్వీకరించి అనుమతులు జారీ చేయడంతో పాటు, నిబంధనల మేరకు జీఎస్టీ చెల్లింపులకు సంబంధిత అధికారి కూడా అందుబాటులో వుంటారని తెలిపారు. బాణాసంచా విక్రయాదారులు ప్రజల భద్రత దృష్ట్యా ప్రమాదాల నివారణకు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. దీపావళి బాణసంచా దుకాణాదారులకు ఇబ్బందులు కల్గించకుండా, ప్రమాదాల నివారణకు ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ అనుమతులు లేకుండా రోడ్లపై బాణాసంచా విక్రయించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే బాణాసంచా విక్రయాలకు ఏర్పాటు చేసే షాపులను లాటరీ పద్దతిలో సక్రమంగా కేటాయించాలన్నారు. సమావేశంలో గుంటూరు ఆర్డిఓ పి.శ్రీఖర్, తహశీల్దార్లు శ్రీకాంత్, రవిబాబు, సాంబశివరావు, నగేష్, డీఎస్పీ బాల సుందరం, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస రెడ్డి, తెనాలి మున్సిపల్ కమిషనర్ జశ్వంత్ రావు, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ తదితరులతో కలిసి లాలుపురం రాము పర్యవేక్షించారు. దీనికి ముందుగా వారు సభాస్థలిని పరిశీలించారుఈ సందర్భంగా లాలుపురం రాము మాట్లాడుతూ, రాష్ట్రంలో పేదరికం పోవాలి.. అసమానతలు తొలగాలి.. అనే ఆశయంతో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలతో ఒకడుగు ముందుకు వేస్తే.. ఆయన ఆశయాలే పునాదిగా పేదల జీవితాల్లో సమూలమైన మార్పులు తేవాలని విప్లవాత్మకమైన సంస్కరణలతో నాలుగడుగులు ముందుకు వేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కే దక్కుతుందని కొనియాడారు. జగన్ నేతృత్వంలో "అభివృద్ధి–సంక్షేమమే" ప్రధాన అజెండాగా ఆంధ్రప్రదేశ్ ముందుకు వెళ్తోందన్నారు. కులం, మతం, ప్రాంతం అనే వివక్షతకు తావులేకుండా పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా సీఎం నిరంతరం శ్రమిస్తున్నట్లు చెప్పారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు అగ్రవర్ణాలలోని పేదల అభివృద్ధే ధ్యేయంగా అనేక కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తూ రాష్ట్రంలో సామాజిక విప్లవం సృష్టించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక సాధికార యాత్రకు లభిస్తున్న అనూహ్య స్పందనే దీనికి నిదర్శనంగా చెప్పుకోవచ్చన్నారు. ఈ క్రమంలో 4వ తేదీన గుంటూరు వస్తున్న యాత్రను జయప్రదం చేయాలని లాలుపురం రాము కోరారు. వైసీపీ నేత నూరి ఫాతిమా మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రయోజనాలకు కట్టుబడి సుపరిపాలన అందించడమే కాక అందరికీ కాణీ ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి విద్య వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. దేశంలోనే మరెక్కడా లేని రీతిలో ఇంగ్లీషు మీడియంలో విద్యను, ఇంటి ముంగిటకే అధునాతన వైద్యాన్ని అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ సరికొత్త చరిత్ర సృష్టించారు. మరోవైపు అన్ని రంగాలలో సమానమైన వాటా కల్పించడం, వారి పేరిట ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయడం, అన్ని పథకాలలో మహిళలనే లబ్ధిదారులుగా నిర్ధారించి, వారికి నేరుగా ఆర్థిక లబ్ధి చేకూర్చడం ద్వారా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మహిళా సాధికారత దిశగా ముందడుగు వేసినట్లు వెల్లడించారు. ప్రజలకు ఇంతగా ప్రయోజనం చేకూర్చారు కనుకనే, "నా వలన.. నా పథకాల వలన.. మీకు మేలు జరిగిందని భావిస్తేనే నాకు ఓటేయండి" అని వైయస్ జగన్ ధైర్యంగా ప్రజల ఆశీస్సులు కోరుతున్నారనీ... ఈ క్రమంలో జరుగుతున్న సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయడం ద్వారా మళ్ళీ జగనన్నకు పట్టం కట్టాలని ఆమె కోరారు.సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ సుభాని, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), అజయ్, గీతా మందిరం చైర్మన్ వెలుగూరి అభయశ్రీ ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ కొత్తపేట సతీష్, పార్టీ నేతలు గులాం రసూల్, తోట ఆంజనేయులు, మాదాసు కిరణ్, రబ్బాని, కౌండిన్య, రెడ్డి కోటేశ్వరరావు, గిరి రాము తదితరులు పాల్గొన్నారు.

## భారత్ టీం ధరించిన జెర్సీలతో కూడిన ఫోటో ఆల్బమ్ అందుకున్న యెనుముల



గురజాల, మేజర్ న్యూస్ : ఐసీసీ క్రికెట్ వరల్డ్ కప్ సందర్భంగా 1975 - 2023 వరకు భారత్ టీం ధరించిన జెర్సీలతో కూడిన ఫోటో ఆల్బమ్ ను సిటీ సిరి డిజిటల్ నెట్వర్క్ ఎం.డి వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి కి స్టార్ స్పోర్ట్స్ నెట్వర్క్ యాజమాన్యం అందజేసింది.

## డిఎస్పీ పల్లపురాజుని సన్మానించిన సిఐలు, ఎస్సైలు




గురజాల మేజర్ న్యూస్,: విధుల్లో ఉన్నత సేవలందించి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న గురజాల డిఎస్పీ పల్లపురాజుని గురువారం సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అట్టహాసంగా సర్పంచుల ప్రమాణస్వీకారం



ఈపూరు మేజర్ న్యూస్:-మండలంలోని కొచ్చర్ల ఉప్పరపాలెం,అంగలూరు గ్రామాలలో కూరాకుల ఆదిలక్ష్మి,, సన్న బోయిన ఆదిలక్ష్మి లు గురువారం సర్పంచ్ లుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఎంపీడీవో రంగనాయకులు వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి గురించి గ్రామస్తులకు వివరించారు. అదేవిధంగా సర్పంచిగా ఎన్నికైన వారికి గ్రామ అభివృద్ధిలో తమ వంతు సహాయ సహాయకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు.ప్రతి ఒక్కరిని కలుపుకుంటా పోయి ప్రజలకి మీ సేవలు అందించాలని సర్పంచులకి ఆయన సూచనలు ఇచ్చారు.ముందుగా నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన కొచ్చర్ల ఉప్పరపాలెం అంగలూరు సర్పంచులను అభినందించి ఘనంగా సత్కరించారు. ఒప్పందంలో భాగంగానే సర్పంచుల మార్పు జరిగినట్లు తెలుస్తోంది. కార్యక్రమంలో జడ్పిటిసి నెంబర్ తుర్లపాటి చౌడయ్య , శాఖమూరి బుచ్చయ్య , గోనుగుంట్ల వెంకట హనుమయ్య , కో పేల దేవరాజు,కట్టా సుబ్బారావు, వైసిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బొడ్డెంపూడి వారి నూతన వస్త్ర బహూకరణ వేడుకల్లో యువ నేత డాక్టర్ కోడెల శివరాం

సత్తెనపల్లి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ నాయకులు కోడెల కుటుంబానికి ఆప్తులు రాయుడు వెంకట్రావు మేనల్లుడు యొక్క నూతన వస్త్ర బహూకరణ వేడుకల్లో సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బంధుమిత్రుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన యువనేత డాక్టర్ కోడెల శివరాం పార్టీ నాయకులు బొడ్డంపుడి నరసింహారావు,



మల్లేశ్వరిల కుమారుడు వెంకట సాయి చైతన్యకు నూతన వస్త్ర బహూకరణ కార్యక్ర మంలో పాల్గొని చిరంజీవిని దీవిం చారు. సాయి చైతన్య భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరారు. కార్యక్ర మంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డులకు శంకుస్థాపన చేసిన వెంకటరామిరెడ్డి



కారంపూడి, మేజర్ న్యూస్: మేజర్ గ్రామపంచాయతీ కారంపూడిలోని సుద్దగుంతల కాలనీలో ప్రభుత్వం ద్వారా నూతనంగా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణానికి మాచర్ల నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సుద్దగుంతల కాలనీలో ప్రధాన రహదారి అస్తావ్యాస్తంగా ఉందని ఈ ప్రాంత వైసీపీ నాయకులు మాచర్ల ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి దృష్టికి తీసుకురావటంతో ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం జరిగింది అని అయన అన్నారు. త్వరలోనే ఈ ప్రాంతంలో సీసీ రోడ్డు ఏర్పాటు చేయడం దీనికి సంబంధించి పనులు కూడా ప్రారంభించడం జరుగుతుందని అయన తెలిపారు. అనంతరం చింతపల్లి గ్రామానికి పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి చేరుకొని గ్రామంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముందు కారంపూడిలోని ఆర్. అండ్. బి బంగ్లా ఆవరణలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఈ నెల 3వ తేదీన మాచర్లలో జరిగే సామజిక సాధికార యాత్ర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ వైసీపీ నాయకులు శ్రీనివాస్ శర్మ, టౌన్ వీరారెడ్డి, ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షఫీ, సర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజానాయక్, యువజన విభాగం నాయకులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ కొమ్మిరెడ్డి. నల్లగురువారెడ్డి, పల్నాడు జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్. అక్బర్ జానీ భాషా, బొమ్మిన. అల్లయ్య, పాతూరి. రామిరెడ్డి, కొమ్ము. చంద్రశేఖర్, వేముల. లింగయ్య, అంతరగడ్డ. ఏసోబు, మైనారిటీ నాయకులు కరీముల్లా, బత్తిన. వెంకయ్య, ఎస్టీ నాయకులు బాలకృష్ణ, ఆశం. విజయభాస్కర్ రెడ్డి, ఒప్పిచర్ల మాజీ సర్పంచ్ రామదేని. అంజయ్య, గడిపత్రి. పూర్ణయ్య, పంగులూరి. రామకృష్ణయ్య, కారాలపాటి. సుబ్బారావు, చీతిరాల. కోటేశ్వరరావు, సురే. సుబ్రహ్మణ్యం, ఆతుకూరి. గోపి, మస్తాన్, కరీమ్, సయ్యద్. సాజన్, కిల్లా. కాశీ, కోరే. సత్యం, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఫోటో జర్నలిజం దినోసత్సవ వేడుకలలో వినుకొండ జర్నలిస్టులకు భారత్ ప్రెస్ ఫోటోఅవార్డ్స్

వినుకొండ మేజర్ న్యూస్: జర్నలిస్టులు వంగపల్లి బ్రహ్మయ్య కేసానపల్లి సుబ్బారావుకు ప్రపంచ ఫోటో జర్నలిజం వేడుకల్లో జరిగిన ఫోటో కాంపిటీషన్లో ఇద్దరికీ స్పోర్ట్స్ విభాగంలో అప్రిసియేషన్ అవార్డ్స్ ,గోల్డ్ మెడల్ ,చెరో రెండు వేల రూపాయలు ప్రైజ్ మని అందుకున్నారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సంస్కృతి సమితి వారు మరియు ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్ మరియు ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా ప్రపంచ ఫోటో జర్నలిజం దినోత్సవ వేడుకలు విజయవాడలో ని బాలోత్సవ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్ర లలో నిర్వహించినటువంటి జర్నలిస్టుల ఫోటో కాంబినేషన్లో వినుకొండ చెందిన జర్నలిస్టులకు స్పోర్ట్స్ విభాగంలో అవార్డ్స్ కు ఎంపికయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో వివిధ పత్రికలలో మరియు చానల్స్ లో పనిచేసే ఫోటో జర్నలిస్టుల ప్రతిభను గుర్తించడానికి జర్నలిజంలో పేరుగాంచిన




స్వర్గీయుల పేరు మీద పలువురు సీనియర్ ప్రెస్ ఫోటోగ్రాఫలకు మెమోరియల్ అవార్డులు అందించారు. రెండు తెలుగు రాష్ట్రాల జర్నలిస్టులు మరియు,ఫోటోగ్రాఫర్ల ప్రతిభ ను వెలికితీయడానికి, అంతర్జాతీయ పురస్కారాలు అందుకోవాలని ఫోటోగ్రఫీ అకాడమి ఆఫ్ ఇండియా ఫాండర్ చైర్మన్ గ్రాండ్ మాస్టర్ తమ్మ శ్రీనివాసరెడ్డి కోరారు ఫోటో జర్నలిజం పితామహుడు ఆస్కార్ బర్మాకిని స్మరించుకుంటూ ఈరోజు విజయవాడ బాలోత్సవ భవన్ లో కార్యక్రమం జరిగింది ముఖ్య అతిథిగా జస్టిస్ డాక్టర్ కే మన్మధరావు (ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థాన న్యాయమూర్తి) చేతుల మీదుగా వంగపల్లి బ్రహ్మయ్య ,కేసానపల్లి సుబ్బారావు లు అవార్డులు అందుకు న్నారు . ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగ రాజు, అంతర్జాతీయ ప్రముఖ కళాకారుడు పద్మశ్రీ ఎస్.వి.రామా రావు(యు ఎస్) ,గోళ్ళ నారాయణ రావు,పాల్గొన్నారు. అవార్డు పొంది నటువంటి వంగపల్లి బ్రహ్మయ్య కేసానపల్లి సుబ్బారావు లు ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ గ్రాండ్ మాస్టర్ టి శ్రీనివాస రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు అవార్డు పొందిన టువంటి ఇద్దరిని వినుకొండ నియోజకవర్గ లోని పలువురు ప్రముఖులు, ఫోటోగ్రాఫర్లు అభినం దించారు.

## 2 లక్షల 116 లు విరాళం




వినుకొండ మేజర్ న్యూస్: పట్టణ అభివృద్ధి సేవా సంఘం ప్రతిష్టాత్మకంగా కొండపైన నిర్మిస్తున్న పునర్నిర్మాణం శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణమునకు సావల్యపురం వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీ భీమని అంకారావు ధర్మపత్ని మస్తానమ్మ వారి కుటుంబ సభ్యులు జరుగుతున్న పనులను ప్రత్యేకంగా పరిశీలించి నిర్మాణమునకు 2 లక్షల 116 రూపాయలను ఆలయ పట్టణ అభివృద్ధి సేవా సంఘం కమిటీ సభ్యులకు అందజేశారు వారు మాట్లాడుతూ పురాతనమైనటువంటి దేవాలయాలకు చేయూతనిచ్చే అవకాశం కల్పించినందుకు కమిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు దాతలను కమిటీ వారు దృశ్యాలవలతో సత్కరించారు ఈ యొక్క కార్యక్రమంలో వినుకొండ పట్టణ అభివృద్ధి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు పెండాల పుల్లారావు గారు అధ్యక్షులు పులిపాటి రామారావు కార్యదర్శి జాజుల మాల్యాద్రి ట్రెజరర్ రెడ్డి నగేష్ బాబు వైస్ చైర్పర్సన్ గంధం బాల్రెడ్డి గజవల్లి నాగ పవన్ కొత్త మాస శివ కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఎంపీ ఆర్ కృష్ణయ్య ని కలిసిన అట్లూరి విజయ్ కుమార్



వినుకొండ మేజర్ న్యూస్ : భారత జాతీయ దళిత క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో అట్లూరి విజయ్ కుమార్ నాయకత్వంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య ని కలిసి దళిత క్రైస్తవ హక్కుల కోసం దళిత క్రైస్తవులను ఎస్సీ గా గుర్తించాలని అర్జీ ఇవ్వడం జరిగినది. ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఎన్నో సంవత్సరాలుగా దళిత క్రైస్తవులను ఎస్సీ హోదా కల్పించాలని ప్రయత్నం చేస్తున్న దళిత క్రైస్తవ సోదరులకు సపోర్టుగా మా నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ఇటీవల అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగినది, కేంద్ర ప్రభుత్వం ఈ యొక్క బిల్లును ఆమోదించకుండా క్రైస్తవులకు మరియు మైనారిటీలకు అన్యాయం చేస్తుందని బాధను వ్యక్తపరుస్తున్నాము మా పార్టీ నుంచి మీ యొక్క సమస్యకు మద్దతుగా మా సహాయ సహకారాలు అందిస్తామని ఎంపీ గారు అన్నారు, ఈ ప్రోగ్రాం జాతీయ కోఆర్డినేటర్ అట్లూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశంలో అన్యాయాన్ని దళిత క్రైస్తవులకు జరుగుతున్న అన్యాయాన్ని గత 18 సంవత్సరాల నుండి దళిత క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీస్తున్న బిజెపి ప్రభుత్వంపై అనేక మారుల విన్నవించినా కుదరక ఎన్నో రాష్ట్ర జాతీయ స్థాయిలో ఉద్యమాలను చేపట్టామని దళితులని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను క్రిస్టియన్ మైనారిటీలను పట్టించుకోక అంతేకాక ఏదైతే దళితులు అనుభవిస్తున్న వివక్షను తొలగించాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని గల మెత్తి చాటడం కోసం దళితులంతా ఏకమై ఇటీవల చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో అన్ని రాష్ట్రాల దళిత క్రైస్తవులు పాల్గొని కార్యక్రమాన్ని పూర్తి చేసి ప్రధానమంత్రి కి, కేంద్ర హోం మంత్రి కి లేఖలు ఇవ్వడం జరిగింది అని అన్నారు, మీ యొక్క మద్దతును తెలియజేసినందుకు ధన్యవాదాలు చెబుతూ క్రైస్తవులు అందరం కూడా మీకు కృతజ్ఞులుగా ఉండి మా దళిత క్రైస్తవుల బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపించినందుకై మీకు మీ ప్రభుత్వానికి మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాల్వ చిన్న బాబు , జిల్లా అధ్యక్షులు ఘంటసాల ధర్మారావు , జిల్లా అధ్యక్షులు జల్లి మోజెస్ , రాష్ట్ర కార్యదర్శి పల్లపు విజయ్ కుమార్ రాష్ట్ర ఎంఆర్పిఎస్ రాష్ట్ర మాల మహానాడు నాయకులు పాల్గొన్నారులి.

# ఎండుగుంపాలెం యస్సీ కాలనీ వాసుల సమస్య పరిష్కరించాలి : యం రాధాకృష్ణ



నాదెండ్ల మేజర్ న్యూస్ : నాదెండ్ల మండలం ఎండుగుంపాలెం యస్సీ కాలనీలో ఏర్పాటు చేస్తున్న కొత్త విద్యుత్ లైన్ నివాస గృహాలకు సమీపం లో ఉండడం ద్వారా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని భయభ్రాంతులు అవుతున్న ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని మరో మార్గం లో విద్యుత్ కొత్త లైన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యం రాధాకృష్ణ పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ కు గురువారం విజ్ఞప్తి చేశారు. గత సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా ఎండుగుంపాలెం యస్సీ కాలనీ వాసులు జిల్లా కలెక్టర్ కి సమస్య పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించడం జరిగిందని రాధా కృష్ణ అన్నారు. అయినా విద్యుత్ అధికారులు విద్యుత్ లైన్ పనులు కొనసాగిస్తూనే ఉన్నారని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారన్నారు. యస్సీ కాలనీ వాసుల భయాందోళన పోగొట్టి మరో మార్గంలో విద్యుత్ కొత్త లైన్ ఏర్పాటు చేసే విధంగా తగు ఆదేశాలు విద్యుత్ అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేసారు. ఈ సమస్య పరిష్కారంలో కలెక్టర్ నిర్ణయం తీసుకునే వరకు ఎలాంటి పనులు చేపట్ట వద్దని విద్యుత్ అధికారులను రాధాకృష్ణ కోరారు. ప్రజల కోసం విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలి కాని ప్రజాభీష్టానికి విరుద్ధంగా బలవంతంగా విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం సరికాదని అన్నారు. జిల్లాలోని అన్ని సమస్యలను చొరవ తీసుకుని పరిష్కరిస్తున్న కలెక్టర్ ఎండుగుంపాలెం యస్సీ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని రాధాకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి దార్ల రాజు, నాదెండ్ల మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు చెవుల ఆంజనేయులు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు కారుచోల స్వప్న కుమార్, చిలకా నాగరాజు, చిలకలూరిపేట రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మర శ్రీహరి, కుంభ హరీష్, బి మురళి, గ్రామ కాంగ్రెస్ నాయకులు దావల మరియదాసు, తలారి వీరాస్వామి, పాలెపోగు డేనియల్, ఎర్ర సాని కోటేశ్వరరావు, పెద్ద సంఖ్యలో ఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మ్యానిఫెస్టోలో చెప్పినవన్నీ అమలు చేసిన వ్యక్తి సీఎం జగన్. : ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట మేజర్ న్యూస్ : మ్యానిఫెస్టోలో చెప్పినవన్నీ అమలు చేసిన వ్యక్తి సీఎం జగన్ కే దక్కుతుంది అని ఎమ్మెల్సీ, కృష్ణ - గుంటూరు - ఎన్టీఆర్ జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ కొనియాడారు. సామాజిక సాధికార యాత్ర లో భాగంగా గురువారం కృష్ణ జిల్లా అవనిగడ్డ లో జరిగిన కార్యక్రమంలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు , మేరుగ నాగార్జున జోగి రమేష్ , బిసి సెల్ అధ్యక్షులు, శాసన మండలి విప్ శ్రీ జంగా కృష్ణమూర్తి తో కలిసి గుంటూరు - కృష్ణ - ఎన్టీఆర్ జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్లు శ్రీ మర్రి రాజశేఖర్, ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి , స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రైతులను ఆదుకున్న ప్రభుత్వం అన్ని వర్గాలకు మేలు చేసిన ప్రభుత్వం చంద్రబాబు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు అన్నారు.. డ్వాక్రా మహిళలు, రైతులను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు. ధైర్యంగా ప్రతీ ఇంటికీ ఓటు అడిగే హక్కు సీఎం జగన్ ఎమ్మెల్యేలకు కల్పించారు. ప్రతీ ఇంటికీ లబ్ధి చేకూర్చిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అన్నారు. గత 75 ఏళ్లలో సచివాలయాలు, వెల్ నెల్ సెంటర్లు ఏ గ్రామంలోనూ చూడలేదు. ప్రజలు సామాజికంగా,ఆర్థికంగా వృద్ధి చెందాలన్నదే సీఎం ఆలోచన అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందారు అంటే అందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏందని ఆయన అన్నారు.

# లక్ష్మీనారాయణ కుమారుడు పవన్ ని పరామర్శించిన ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : పట్టణంలోని పురుషోత్తమపట్నంలో ఉన్న చిన్నకాపు తోట లక్ష్మీనారాయణ కుమారుడు వంశీ ని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. గత కొంత కాలంగా అస్వస్థులుగా వున్న వంశీ ఆరోగ్యం కుదుట పడాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు తోట సత్యం , తోట శ్రీనివాస రావు , తెల్లప్రోలు రాంమూర్తి ,నాగబాబు , అయ్యప్ప , పలువురు వార్డు నాయకులు పాల్గొన్నారు.

# యడ్లపాడు తహసీల్దార్ గా వై. కుటుంబరావు



యడ్లపాడు, మేజర్ న్యూస్: మండల తహసీల్దార్ గా వై. కుటుంబరావు పదవీబాధ్యతలు స్వీకరించారు. నూతన తహసీల్దార్ కుటుంబరావు కు పుష్పగుచ్ఛము అందించి ఉప తహసీల్దార్ ఎస్. శ్యామలత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ చక్రవర్తి, రాష్ట్ర vro ల సంఘము ఉప ప్రధానకార్యదర్శి K.A.CHARY, మండలము లోని అన్ని గ్రామాల రెవెన్యూ అధికారులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలియపరిచారు. తదనంతరము గ్రామ రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది తో సమావేశం నిర్వహించడం జరిగింది.

# మాచర్ల పట్టణ సిఐగా శరత్ బాబు



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల పట్టణ సిఐగా పి. శరత్ బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. నూతన బాధ్యతలు చేపట్టిన సిఐ శరత్ బాబుకు స్టేషన్ సిబ్బంది పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇసుక అక్రమ రెండు ట్రాక్టర్లు స్వాధీనం



వినుకొండ మేజర్ న్యూస్: జాయింట్ డైరెక్ట ర్), సే బ్ పల్నాడు జిల్లా వారి ఆదేశాల మేరకు వినుకొండ సిబ్బంది ఇసుక అక్రమ రవాణా గురించి వినుకొండ మండలం లోని గొకనకొండ గ్రామ పరిధిలో నిర్వహించిన దాడిలో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేయుచున్న రెండు ట్రాక్టర్లు ను మరియు 8 టన్నుల ఇసుక ను సీజ్ చేయటం జరిగినది. ఇసుక తో కూడిన ట్రాక్టర్లు ను డ్రైవర్లు అంకమశెట్టి చంద్రశేఖర్ . వెల్చూరు గ్రామం అంకమ్మరావు, , గొకనకొండ గ్రామం అను వారిని తదుపరి చర్య నిమిత్తమై వినుకొండ పోలీస్ స్టేషన్ నందు అప్పగించడమైనది. దాడులలో సెబ్ ఇన్స్పెక్టర్ ఆర్ విజయ భాస్కర్ రావు వినుకొండ, సబ్ ఇన్స్పెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు వైసిపి సత్కారం



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : పట్టణంలోని వైసిపి కార్యాలయంలో గురువారం ప్రతిభావంతులైన ముస్లిం పెద్దలకు సత్కార కార్యక్రమం జరిగింది. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 2021 సంవత్సరంలో పద్మశ్రీ అవార్డు గ్రహీతలైన షేక్.మహబూబ్ సుభాని షేక్ కాలీషాభి దంపతులకు 2023 రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్అచీవ్మెంట్ అవార్డు ఇవ్వడం జరిగింది. తమిళనాడు రాష్ట్ర నాదస్వర సలహాదారులు , శ్రీరంగ దేవస్థాన నాదస్వర పండితులు అయినా వీరు దేశానికే గర్వ కారణమని రఫాని ఈ సందర్భంగా అన్నారు. ఈ పద్మశ్రీ అవార్డు పొందిన దంపతులిద్దరికు సన్మానం చేయడం తన అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వైయస్సార్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాదర్ బాషా, మాజీ కరణం సిహెచ్.విజయ్ కుమార్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి ప్రముఖులు, ముస్లిం పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దర్శి నాగరాజుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కిలారి



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని మండలం వెంకటకృష్ణాపురం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త దర్శి నాగరాజు అకాల మరణం పొందారు విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య గురువారం వారి నివాసానికి వెళ్లి నాగరాజు భౌతికకాయాన్ని సందర్శించి పూలదండలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు వారి కుటుంబానికి అండగా ఉంటానని పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని ధైర్యం ఇచ్చి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు శ్రీ కిలారి వెంకట రోశయ్య తో పాటు పెదకాకాని శివాలయం చైర్మన్ అమ్మిశెట్టి శంకర్రావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతి చెందింన వ్యక్తి ఆచూకి తెలపండి



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: రూరల్ మండలం పెదరావూరు గ్రామ శివారు నందు గల మలుపు వద్ద ఒక గుర్తు తెలియని సుమారు 25 సంవత్సరాలు వయసు గల యువకుడు ద్విచక్ర వాహనాన్ని వేగంగా నడుపుతూ, గురువారం తెల్లవారుజాము సమయంలో మలుపు పక్కనే ఉన్న ఎలక్ట్రికల్ పోలుకు గుద్దుకొని మృతి చెందాడు. సదరు మృతుని ఆచూకీ తెలిస్తే తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ నందు తెలియపరచగలరని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మృతదేహాన్ని తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో మార్చురీ నందు భద్రపరచడమైనది.సంప్రదించవలసిన నెంబర్ 9440796170.

## వివిఐటి అధ్యాపకునికి డాక్టరేట్ ప్రధానం



పెదకాకాని మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నంబూరు గ్రామంలో గల వి వి ఐ టి కళాశాల నందు ఎలక్ట్రానిక్స్అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగాయలంక దుర్గారావుకు డిజిటల్ ప్రాసెసింగ్ పై చేసిన పరిశోధనకు గాను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వారిచే డాక్టరేట్ పట్టా పొందినట్లు కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు దుర్గారావు స్కిన్ క్యాన్సర్ దయాగ్నోసిస్ విత్ ఎన్ హాండ్స్ ఫజి ఆప్టిమైజేషన్ పై చేసిన పరిశోధనా పత్రాలను డాక్టర్ జి సుధారాణి పర్యవేక్షణలో అందించడం ద్వారా ఈ డాక్టరేట్ పట్టాను పొందినట్లు విద్యాసాగర్ తెలిపారు దుర్గారావును కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి డీన్ ఆఫ్ అకాడమిక్ డాక్టర్ గిరిబాబు డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ కుమార్ స్వామి ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ విభాగాధిపతి భానుమూర్తి లు అభినందించారు

# విద్యార్థులకు అవగాహన సదస్సు



దుగ్గిరాల మేజర్ న్యూస్: స్థానిక కొత్త రఘురామయ్య మెమోరియల్ డిగ్రీ కళాశాల నందు గురువారం విద్యార్థులకు విజిలెన్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక ఇన్సాన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముందుగా అవినీతి నిర్మూలన గురించి ప్రతిజ్ఞ విద్యార్థులతో చేయించారు. తదుపరి విద్యార్థులకు బహుమతులు అందజేశారు అదేవిధంగా బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసర చన, డిబేట్ నిర్వహించి, విజేతలకు బహుమతుల ను అందజేశారు. ఈ సందర్భంగా ఇన్సాన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు గద్దె వాసు మాట్లాడుతూ సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను అక్టోబర్ 30 నుండి నవంబర్ 5వ వరకు నిర్వహిస్తున్నమన్నారు. దీనిలో భాగంగా హిందు స్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ హెచ్.పీ గ్యాస్ డీలర్లు అందర్నీ కాలేజ్, పాఠశాల లు, ప్రైవేట్ ప్రభుత్వ రంగాలలో నిర్వ హించమని కోరడం జరిగిందన్నారు. దీనికోసం దుగ్గిరాల డిగ్రీ కళాశాలలో విద్యార్థులచే అవినీతి నిర్మూలన గురించి ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ కొత్త గిరిధర్ మాట్లా డుతూ కంభంపాటి నారాయణ జూనియర్ కళాశాల, కొత్త రఘురామయ్య మెమోరియల్ డిగ్రీ కళాశాల ఆవరణలో స్థానిక ఏజెన్సీస్ వారు విద్యార్థులకు అవనీతి నిరోధకత గురించి అవగా హన ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమన్నా రు. సమాజంలో మార్పు అనేది విద్యార్థుల దగ్గ ర్నుంచి మొదలవ్వాలని,విద్యార్థులని మనం చైతన్యవంతులని చేయటం అనేది చాలా స్ఫూర్తిదా యక మన్నరు. గ్యాస్ ఏజెన్సీ వారికి తమ కళాశాల తరఫున ధన్యవాదాలు తెలిపామన్నరు.విద్యార్థులు ఈ అంశాలలో అవగాహన సంపాదించి, చుట్టుపక్కల ఉన్నటువంటి వ్యక్తుల్లో చైతన్యం కలుగజేయాలన్నరు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి బి.రాంబాబు,టి. రాఘవరెడ్డి, కే.సరళ దేవి,వై. పూర్ణచంద్రరావు, గ్యాస్ సిబ్బంది పద్మజ,రాంబాబు, కొండలు,యాదవతి,మున్న, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగ్గు రోడ్డు లో గంజాయి బ్యాచ్ ఆగడాలు..!



తాడేపల్లి మేజర్ న్యూస్ : తాడేపల్లి ప్రాంతంలోని ముగ్గురోడ్డు ప్రాంతంలో గంజాయి బ్యాచ్ ఆగడాలు మితిమీరి పోతున్నాయి. నిత్యం ముగ్గురోడ్డు పరిసరాల ప్రాంతాలతో గంజాయి బ్యాచ్ ఆగడాలు అన్ని ఇన్ని కావు.రాత్రి 12 గంటలు దాటిందంటే వీధులలో తిరుగుతూ మారణాయుధాలతో దాడులు చేస్తూ, బయ భ్రాంతులకు గురి చేస్తున్నారు.ఇళ్లల్లో ఆడపిల్లలు ఉన్నారు నిత్యం బయపడుతూ గడపవలసి వస్తుంది అని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతాలలో ఎక్కడపడితే అక్కడ గంజాయి విక్రయాలు జరుగుతున్నాయి, పోలీసులు సరిగా పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. బుధవారం ముగ్గురోడ్డు ప్రాంతంలో గంజాయి బ్యాచ్ ఆ ప్రాంత మహిళలపై దాడి చేసిన సంగతి విధితమే. పది రూపాయల కోసం గొడ్డలితో దాడి ముగ్గురోడ్డు ప్రాంతంలో బుధవారం గంజాయి బ్యాచ్ కేవలం పది రూపాయల కోసం మహిళపై దాడి చేశారు. ప్రశ్నించిన వారిని చంపుతామని బెదిరించారు. ఈ ప్రాంతంలో గంజాయి బ్యాచ్ ఆగడాల మితిమీరి పోతున్నప్పటికీ పోలీసులు పర్యవేక్షణ లేదు. దీనితో వారిది ఇష్టారాజ్య మైపోతున్నది. ఏదో నామ మాత్రంగా ఆ సెర్చ్ ఈ సెర్చ్ అంటూ మొక్కుబడి తనిఖీలు తప్ప వారు చేసింది ఏమి లేదు అని పెదవి విరుస్తున్నారు. ఈ ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండనీ ప్రజలు కోరుతున్నారు. స్థానిక రాజకీయ నాయకులు అండతో గంజాయి బ్యాచ్ రెచ్చి పోతున్నారనీ విమర్శగా ఉంది. మహిళలు అనికూడా చూడకుండా అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు, దాడి చేస్తున్నా రంటున్నారు. వీరి వేధింపులు భరించలేక పోతున్నాం కాపాడండి మహాప్రభో అని పోలీసులను ఆ ప్రాంత ప్రజలు వేడుకుంటున్నారు. ముగ్గురోడ్డు పరిసరాల ప్రాంతాల స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విందితులపై కఠిన చర్యలు తప్పవు. సీఐ మల్లికార్జునరావు హెచ్చరిక ముగ్గు రోడ్డు ఘటనలో నిందుతులపై కఠిన చర్యలు ఉంటాయనీ తాడేపల్లి సిఐ మల్లికార్జున రావు హెచ్చరించారు. గురువారం అయిన విలేకరులతో మాట్లాడారు. ఇకపై ముగ్గురోడ్డు పరిసర ప్రాంతాలలో పోలీసులు నిఘా ఉంటుందనీ స్పష్టం చేశారు.సీసీ కెమెరా ఏర్పాట్లుపై పరిశీలిస్తున్నా మన్నారు. ఇక నుంచి మా స్టైల్ లో గంజాయి ఇతర అవాంచనీయ ఘటనలకు పాల్పడే వారిపై గట్టి చర్యలు ఉంటాయనీ తీవ్రంగా హెచ్చరికలు జారీ చేశారు.

## రైతులు సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య



పెదకాకాని మేజర్ న్యూస్ : ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగునీటి కాలువల్లో నీటి సరఫరా పరి మాణం తగ్గిన మాట వాస్తవమే నని అయితే ప్రధాన కాలువలకు అను సంధానంగా ఉన్న బోదకా లవల పునరుద్ధ రణతో సాగు నీటిని పంట పొలాలకు సక్రమంగా సరఫరా చేసే అవకాశం కలిగిందని పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య తెలిపారు గుంటూరు ఛానల్ నుండి హై లెవెల్ ఛానల్ కి వెళ్లే బోదే కాలువల లో ఉన్న తోటి కాడ గుర్రపుడెక్క తొలగించడం వలన నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగిపోయాయని తెలిపారు ఈ బోధ కాలవలో ద్వారా ఉప్పలపాడు వెంకట కృష్ణాపురం శుద్ధపల్లి అనంతర పాడు సెల పాడు తదితర గ్రామాల్లోని పంటకు సాగునీరు పుష్కలంగా అందుతుంది ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తెలిపారు.

## కోడికి నాలుగు పంచదార పలుకులు విదిల్చి..కోడి పిల్లలను కాళ్ళతో తన్నుకు పోయే గద్ద కేసీఆర్

తుళ్లూరు మేజర్ న్యూస్ : కోడికి నాలుగు పంచదార పలుకులు విదిల్చి, తల్లి కోడిని ఏమార్చి, దాని పిల్లలను కాళ్ళతో తన్నుకు పోయే గద్ద తెలంగాణా ముఖ్యమంత్రి కెసీఆర్ అని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో తీవ్రవాదం, ఉగ్రవాదం వంటి వాటిలో మాత్రమే ఆటంక వాదులు ఉంటారని, కెసీఆర్ ప్రజాస్వామ్య ముసుగులో ఉన్న పెద్ద ఆటంక వాది అని తేల్చి చెప్పారు. ప్రాంతీయ విషబీజాలు నాటకుండా కేసీఆర్ ఉండలేరని చెప్పారు. ఏపీ ప్రజలను తిట్టక పోతే, ఆయనకు ముద్ద దిగదని, నిద్ర కూడా పట్టదని పేర్కొన్నారు. ఎన్నికలు లేకుంటే ఒకలా, ఎన్నికలు ఉంటే మరోలా మాట్లాడటం ఆయన ద్వంద్వ నీతికి నిదర్శనం అన్నారు. బిఆర్ఎస్ ఓడితే, హైదరాబాద్ నగరం అమరావతి అవుతోందని, డబుల్ రోడ్డు ఉంటే తెలంగాణ, సింగిల్ రోడ్డు ఉంటే ఏపీ అంటూ వ్యాఖ్యలు చేస్తున్న కేసీఆర్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో రహస్య ఒప్పందం ఎందుకు చేసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. అమరావతి వినాశనంలో కేసీఆర్ కూడా భాగ స్వామి అన్నారు. పక్కవాడు నాశనంలో ఆనందాన్ని వెతుక్కునే అలవాటు కేసీఆర్ కు దండిగా ఉందని అన్నారు. తెలంగాణకు దళితులను ముఖ్యమంత్రి చేస్తానన్న ఆయన దళిత బంధు పథకంతో సరిపుచ్చారని ఆరోపించారు. తెలంగాణా ఇస్తే, టిఆర్ఎస్ ను కాంగ్రెస్ లో విలీనం చేస్తానని సోనియాగాంధీని మోసం చేయలేదా? అని ప్రశ్నించారు. పదేళ్ళ కేసీఆర్ పాలన ప్రజలకు బర్రెలు, గొర్రెల మాత్రమే ఇచ్చిందని, బంగారు పళ్ళెం తాను, తన కుటుంబ సభ్యులకు ఇచ్చారని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ గా ఎదిగింది కానీ, తెలంగాణా ప్రజలు బర్రెలు, గొర్రెలను దాటి ఎదగ లేదని పేర్కొన్నారు. కెసీఆర్ వ్యాఖ్యలకు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించాలని, ఏపీ ప్రజల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టొద్దని కోరారు.

# పాడి పశువుల మాటున రూ.2,887 కోట్ల కుంభకోణం



తెనాలి, మేజర్ న్యూస్: పాడి పశువుల కొనుగోలు, పంపిణీ మాటున వైసీపీ ప్రభుత్వం భారీ కుంభకోణం చేసిందని, ఈ కుంభకోణం విలువ రూ.2,887 కోట్ల అని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ధ్వజమెత్తారు. గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షల కొద్దీ పాడి పశువుల కొనుగోలు చేశామని శాసన సభలో ప్రభుత్వం చెప్పిన అధికారిక లెక్కలకు,క్షేత్రస్థాయిలో అధికారుల చేసిన పరిశీలనలో తేలిన లెక్కలకు అసలు పొంతనే లేదన్నారు.అధికారుల పరిశీలనలో ఉన్నవి కేవలం 8 వేల మాత్రమే అని తెలిపారు. వైయస్సార్ చేయూత పథకం కింద,పశువుల కొనుగోలులోనే దాదాపు వేల కోట్లు అవినీతి జరి గిందని, ఈ స్కామ్ బీహార్ దాణా కుంభకోణం కటే పెద్దదన్నారు.మినీ డైరీల పేరుతో అక్కచెల్లెమ్మలను వైసీపీ ప్రభుత్వం నిండా మోసం చేసిందన్నారు. పశువుల స్కామ్ కింద ముఖ్యమంత్రి, సంబంధింత మంత్రులు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మహిళ సాధికారతపై శాసనసభలో ఈ ఏడాది సెప్టెంబర్ 23వ తేదీన జరిగిన స్వల్పకాలిక చర్యలో భాగంగా మహిళ సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ మహిళ ఆర్థిక స్వావలంబన కోసం 2,08,790 పాడి పశువులను కొనుగోలు చేశామని చెప్పారని విచిత్రంగా ఆ మరుసటి రోజే వ్యవసాయ శాఖపై జరుగుతున్న చర్చలో సంబంధింత మంత్రి పాల వెల్లువ పథకం కింద 3.94 లక్షల పాడి పశువులను కొనుగోలు చేశా మని చెప్పారని మనోహర్ అన్నారు. ఒక్క రోజులోనే 1.85,210 పాడి పశువులు ఎలా పెరిగాయో ముఖ్య మంత్రి, సంబంధింత మంత్రులు సమాధానం చెప్పాలన్నారు.క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేసిన పశు సంవర్ధక శాఖ డెయిరీ విభాగాల అధికారులకు వాస్తవంలో కనిపించినవి 8 వేల పశువుల మాత్రమే అన్నారు.ఒక గేదెను కొనుగోలు చేసి ఆ గేదెను అనేకమంది కోసం కొనుగోలు చేసినట్లు లెక్కలు చూపించారన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో ఒక పాడి పశువును కొనుగోలు చేయాలంటే రూ.75 వేలు ఖర్చు అవుతుందని అదే ఇతర రాష్ట్రంలో కొనుగోలు చేయాలంటే ప్రయాణ ఖర్చులు కలుపుకుని రూ.83 వేలు అవుతుందన్నారు.ఒక మంత్రి 2,08,790 పాడి పశువులు కొనుగోలు చేశామని చెప్పారు.ఇంకో మంత్రి 3.94 లక్షల పశువులు కొనుగోలు చేశామని చెప్పారు.వీటికి వేల కోట్లు వెచ్చించారన్నారు.క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలనలో 8 వేలు పాడి పశువులు మాత్రమే కొనుగోలు చేసినట్లు తేలిందన్నారు.3.86 లక్షల పశువులు కొనుగోలు చేసినట్లు చూపించి ఆ నిధులను దోచేశారని రూ.2887 కోట్లు అవినీతి జరిగిందన్నారు. ఈ విషయాన్ని వైసీపీ గుర్తు పెట్టుకోవా లన్నారు.పాడి పశువుల స్కామ్ లో సొమ్ము ఎక్కడికి వెళ్లిందో ముఖ్యమంత్రి సమాదానం చెప్పాలన్నారు. పశువుల కొనుగోలు స్కామ్ ఎలా జరిగిందో,వేల కోట్లు సొమ్ములు ఎలా వెళ్ళాయో విచారణ చేయించి ప్రజలకు తెలిపాలన్నారు.

# కొల్లు రవీంద్ర పై అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నాం



పొన్నూరు మేజర్ న్యూస్ : మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పై అక్రమ కేసులు పెట్టడాన్ని చేబ్రోలు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. చేబ్రోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోచేబ్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మైలా వెంకటరామరాజు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలను నిరంతరం చైతన్య పరుస్తున్న బడుగు బలహీన వర్గాల నాయకుడు మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పై అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నాం.వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, జగన్ రెడ్డి మద్యం కుంభకోణాన్ని ప్రజలకు వివరిస్తున్నందుకే.. కక్ష పూరితంగా మద్యం కుంభకోణాన్ని తెలుగుదేశం నేతలపై పెట్టి అణచివేసే కుట్ర చేస్తున్నారు. అడ్డగోలుగా కేసులు, తప్పుడు ఆరోపణలు చేయడం తప్ప జగన్ రెడ్డి సాధించిందేమీ లేదు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని అణచివేయడమే లక్ష్యంగా కొల్లు రవీంద్రపై తప్పుడు కేసు పెట్టారు. రాష్ట్రంలోని మద్యం అమ్మకాలు, తయారీ, సరఫరా, డిస్టిలరీస్ పై జగన్ రెడ్డి సీబీఐ విచారణ కోరగలడా అని ప్రశ్నించాడు. కల్తీ మద్యం అమ్ముతూ దాదాపు 40 లక్షల మంది ఆరోగ్యాన్ని పాడు చేశాడు. 30వేల మంది బలైపోయారు.జగన్ తన దోపిడీ కోసం తీసుకొచ్చిన నూతన మద్యం విధానం వల్ల ప్రభుత్వ ఖజానాకు ఎలాంటి ఆదాయం రాకపోయినా, తాడేపల్ల ప్యాలెస్ కు మాత్రం వేలకోట్లు చేరాయి. రూపాయిఅవినీతిని రూపించకుండా స్కిల్ డెవలప్ మెంట్ లో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారు. చంద్రబాబు కు బెయిల్ తథ్యమని తెలియడంతో అప్పటికప్పుడు మద్యం టెండర్లలో ఏదో జరిగిపోయిందంటూ కేసు పెట్టారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకి మధ్యంతర బెయిల్ వస్తుందని తెలిసే జగన్ తాను ఆడమన్నట్టు. ఆడే వాసుదేవరెడ్డి ద్వారా మద్యం కేసు పెట్టించాడు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మైలా వెంకట రామరాజు, ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మి నారా యణ ,నారాకోడూరు మాజీ ఎంపీటీసీ బండ్లమూడి జ్యోతి కుమార్ గుంటూరు జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గైరబోయిన బసవ శివశంకర్ రావు, నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గొడుగునూరి శ్రీనివాసరావు అధికార ప్రతినిధి తాటి శంకర్రావు నియోజకవర్గ రైతు సంఘ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు జిల్లా రైతు సంఘ కార్యదర్శి వెంకట్రావు మండల బీసీ సెల్ అధ్యక్షులు ఉయ్యూరు నాగరాజు నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి వేమూరి వీర శంకర్ చేబ్రోలు మాజీ వార్డ్ మెంబర్ కొలగాని వెంకటేశ్వరరావు శెలపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు మోర్లా నాగేశ్వ రావు, గైరబోయిన బసవయ్య దానబోయిన హరికృష్ణ ముద్ర బోయిన రామారావు పాల్గొనినారు.

# గ్రామ సీమల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తా



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : గ్రామ సీమల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని, గత పాలకులు క్షేత్రస్థాయిలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పొన్నూరు మండలం నండూరు గ్రామంలో రూ 44 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సభకు నండూరు గ్రామ సర్పంచ్ అక్కి నాగరాజు అధ్యక్షత వహించారు. సీనియర్ వైసిపి నాయకులు వల్లూరి శ్రీనివాస శర్మ సభ నిర్వహణ చేశారు. సభలో ఎమ్మెల్యే రోశయ్య మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల ముందుకు తీసుకువెళ్లి పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సేవలు ప్రశంస నియమన్నారు. గత పాలకులకు సంకల్పం ,చిత్తశుద్ధి కొరవడటంతో అభివృద్ధి సన్నగిల్లిందన్నారు. ప్రజలకు మోసం చేయడంలో ఉన్న నైపుణ్యత ప్రజలను ఆదుకోవాలని ఆలోచన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. జన్మభూమి కమిటీల ద్వారా ఒక సామాజిక వర్గంతో పాటు తెలుగు తమ్ముళ్లకు సంక్షేమ పథకాలు కట్టబెట్టారని ఆయన విమర్శించారు కులాలు, మతాలు, రాజకీయ పార్టీలకు రహితంగా వాలంటీర్ల ద్వారా రాజకీయ నేతల ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నారు అన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు ఇప్పటివరకు తప్పు చేయలేదు అని చెప్పకుండా మధ్యంతర బెయిల్ తీసుకోవడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ప్రతి గ్రామంలో రూ 80 లక్షలతో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినికులు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు పొన్నూరులో ఈ నిరాఖరులో నిర్వహించే సామాజిక సాధికారత యాత్రను నియోజకవర్గం లోని వైసిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే రోశయ్య పిలుపునిచ్చారు. అనంతరం నండూరు గ్రామానికి చెందిన బుడ్డ శ్రీనివాసరావు, రాజశ్రీ కుటుంబాలతో పాటు మరి కొంతమంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఎమ్మెల్యే రోశయ్య వారికి పార్టీ కండువాళ్లు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నండూరు గ్రామానికి చెందిన జంగా అబ్రహం సారమ్మ దంపతులను ఎమ్మెల్యే రోశయ్య దృశ్యాలు వాళ్ళు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. నూతనంగా నిర్మించిన నండూరు గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే రోశయ్య ప్రారంభించారు. కొత్తపేటలో రూ 20 లక్షలతో



నిర్మించే సిమెంటు రోడ్డు కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సభలో ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, స్టేట్ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ దాసరి నారాయణరావు, గ్రామ సర్పంచ్ అక్కి నాగరాజు, వైసీపీ సీనియర్ నేత శ్రీనివాస శర్మ, వ్యవసాయ జిల్లా డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, వైసిపి నాయకులు ఏఎంసి డైరెక్టర్ చంటి, కొండ సాయి, అబ్రహం, నంకపోతు పిచ్చి రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషు, అయ్యన్న, మండల కో ఆప్షన్ సభ్యుడు మస్తాన్ షరీఫ్, షేక్ సర్దార్, చిన ఇండికంపాడు సర్పంచ్ ఆగిశెట్టి గాంధీ, మండల ఉపాధ్యక్షుడు అంబటి రాఘవయ్య, నండూరు ఎంపిటిసి నార్ని నాగరాజు, అంబటి వెంకటేశ్వరరావు, ది గోపి, వెంకటసుబ్బయ్య, కందుల వెంకట సుబ్బారావు, రఘురాం విద్యాసాగర్, లతోపాటు ఎంపీడీవో శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు ,సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ అవగాహన సదస్సు వారోత్సవాలు





దుగ్గిరాల, మేజర్ న్యూస్ : విజిలెన్స్ వారోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా ఇన్సాన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో గురువారం దుగ్గిరాల జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలోని విద్యార్థులకు అవినీతి నిరోధక సదస్సు సమావేశం జరిగింది .ఈ సదస్సులో ఎస్సే అండ్ డిబేట్ కాంపిటీషన్ నిర్వహించారు .ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు .విద్యార్థుల చేత పౌరుల సమగ్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగిం ది. ఈ సదస్సులో పాఠశాల పూర్వపు విద్యార్థిని.ఇన్ సాన్ గ్యాస్ ఏజెన్సీ అధినేత గద్దె అనసూయను స్కూల్ అధ్యాపక బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం, గద్దె శ్రీనివాస్, పద్మ ,కొండలు, దోస్త్ రావు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మనసున్న మనుషులు మరణించిన హృదయాల్లో ఉంటారు



తెనాలి,మేజర్ న్యూస్: మంచి వ్యక్తిత్వం కలిగిన వారు చనిపోయిన వారు చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటాయని మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు సుద్దపల్లి నాగరాజు పేర్కొన్నారు.నేత్ర ప్రదాత కోట్ల నెహెమ్యా ఏడవ వర్ధంతి సందర్భంగా తెనాలి రైల్వే స్టేషన్ రోడ్ లోని శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవ సమితి కార్యాలయం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.నెహెమ్యా తాను చనిపోయే ముందు నేత్రదానం కూడా చేసి తన సేవ గుణాన్ని చాటుకున్నారని చెప్పారు.ఎంతో కష్టపడి పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను మరవకుండా వారిని జ్ఞాపకం చేసుకుని సేవా కార్యక్రమాలు చేస్తే తల్లిదండ్రుల ఆశీర్వచనాలు బిడ్డల కుటుంబం పై ఉంటుందని చెప్పారు.ఎవరు కూడా తల్లిదండ్రులను మరువకూడదని సూచించారు ఆయన కుమారుడు దిలీప్ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ప్రశంసించారు.నెహెమ్యా కుమారుడు కత్తెర యువసేన అధ్యక్షుడు కోట్ల దిలీప్ మాట్లాడుతూ తాను సేవారత్న సుద్దపల్లి నాగరాజును ఆదర్శంగా తీసుకుంటానని చెప్పారు.తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ జడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టినా దంపతులు హార్వెస్ట్ ఇండియా సంస్థ ద్వారా చేస్తున్న సేవా సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం జరిగింది కార్యక్రమంలో ఎంపీటీసీ మైల భాను మాజీ ఎంపీటీసీ పిడపర్తి కిరణ్ ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు కొండముది బోసు, పాస్టర్ ఆనే రవీంద్ర, సేవా సమితి నిర్వాహకుడు కుర్ర శీను,కాకాని సాంబయ్య,కోట్ల సతీష్ బాబు,దుబ్బ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## హెచ్ఐవి రోగులకు వస్త్రాలు పంపిణీ



తెనాలి, మేజర్ న్యూస్: క్రీడ్ సొసైటీ వ్యవస్థాపకుడు, అధ్యక్షులు స్వర్గీయ బ్యాల ఉమారాణి 60వ జయంతి సందర్భంగా సొసైటీ సభ్యులు స్థానిక విహాన్,షిప్ కార్యాలయం నందు 11మంది హెచ్ఐవి మహిళలకు గురువారం నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగి గంగోలు శ్రీలత పాల్గొని మాట్లాడారు. క్రీడ్ సొసైటీ సభ్యులు చేస్తున్న సేవ అభినందనీయమన్నారు. హెచ్ఐవి ఉన్న వారు వ్యక్తి గత పరిశుభ్రతను,పౌష్టికాహారం తీసుకోకుని ఏఆర్టి మందులు వాడాలిన్నారు. ఈ కార్యక్రమంలో షిప్,విహాన్,ప్రోగ్రామ్ మేనేజర్ కిరణ్,క్రీడ్ సభ్యులు షిప్ విహాన్ సిబ్బంది,టీబీ యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము ప్రజలకు ఎంతో మేలు

తెనాలి, మేజర్ న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెనాలి పురపాలక సంఘ కమిషనర్ మేడికొండ జశ్వంత్ రావు అన్నారు. స్థానిక చెంచుపేట రత్నశ్రీ పాఠశాలఆవరణయందు జగనన్నఆరోగ్యసురక్ష కార్యక్రమం ఈరోజు నిర్వహించడం జరిగినది. ఈ శిబిరంలో డాక్టర్ వి. మహిత,డాక్టర్ ప్రియాంక,డాక్టర్ దేవికా వాణి పాల్గొనగా,జనరల్ ఓపి. , మంది, మంది, అష్టమాలజి ఓపి మంది, ఈఎన్టి ఓపి మందిని పరీక్షించడంజరిగినది. ఈ కార్యక్రమమునకు 28 వ వార్డు కౌన్సిలర్ శ్రీ యాతాటి అనిల్ గారు పాల్గొని, స్కూల్ విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించుట పరిశీలించి సంతృప్తి చెందారు. అనంతరం క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థాలను కౌన్సిలర్ శ్రీ యాతాటి అనిల్ గారు, వైద్యాధికారి డాక్టర్ మహిత గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులుషేక్అహ్మద్ గారు, డి.చంద్ర కుమారి గారు, అడ్మిన్ సందీప్ గారు,డిపిఎమ్ఓ జంగంశ్యామ్,అసిస్టెంట్ మలేరియాఆఫీసర్ చిరసానిప్రభాకరరెడ్డి,యుయల్ బిఆరోగ్యవిస్తరణాధికారిఅందె బాలచంద్రమౌళి,సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠఉమాకాంత్, సూపర్వైజర్ మల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ రషీద్ భాషీద్,టీబి సూపర్వైజర్ పల్లికొండరవికుమార్,హెచ్ వి దాసరివిజయ కుమారి వెంకటేశ్వరమ్మ ఆరోగ్య సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## గడప-గడపలో నిజం చెబుదాం

**- వైసీపీ క్లస్టర్ - 4 అధ్యక్షుడు బందా రవీంద్రనాథ్**



గుంటూరు,మేజర్ న్యూస్ : తాను ప్రవేశపెట్టే ప్రతి పథకం పేదల జీవితాల్లో సమూలమైన మార్పులు తేవాలన్న ఏకైక లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ ముందుకు సాగుతున్నట్లు గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్, గుంటూరు క్లస్టర్ - 4 వైసీపీ అధ్యక్షుడు బందా రవీంద్రనాథ్ వెల్లడించారు. ఈ క్రమంలో గడిచిన నాలుగున్నరేళ్ళ సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధిని చేకూర్చిన ఘనత వైయస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందని కొనియాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 37వ డివిజన్ ముఖ్య నేతల సమావేశం బుధవారం రామన్నపేటలో జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన బందా రవీంద్రనాథ్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలతో పాటు అగ్రవర్ణాలలోని నిరుపేదలను సైతం కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా సీఎం అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లో భావిస్తూ అందులో చెప్పినవే కాక చెప్పనివి కూడా అమలు పరిచి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని తెలిపారు. అంతే కాక నా వలన, నా ప్రభుత్వం వలన మీకు మంచి జరిగిందని భావిస్తేనే నాకు ఓటేయండని ధైర్యంగా పిలుపునిచ్చిన ఏకైక ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారని ఆయన వ్యాఖ్యానించారు. ఈనేపథ్యంలో 9వ తేదీ నుంచి జరుగనున్న గడపగడపకు కార్యక్రమంలో నిజాలు చెప్పుకుంటూ తిరగడం ద్వారా ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బందా రవీంద్రనాథ్ పిలుపునిచ్చారు. సమావేశంలో ఉడతా కృష్ణ, గంగాధరరెడ్డి, సత్యనారాయణరెడ్డి, సంజీవరెడ్డి, రోజా, సంతోష్, కౌండిన్య, ప్రవీణ్ కుమార్, వెంకాయమ్మ, శివపార్వతి, మృత్యుంజయరెడ్డి, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, రెడ్డి కోటేశ్వరరావు, ఉడుముల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాలపై ప్రభుత్వం నిర్ణయం హర్షణీయం : చాంద్ భాషా



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు చాంద్ భాషా గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 114 జీవో ద్వారా కాంట్రాక్టు ఉద్యోగులందరికీ 100% జీత భత్యాలు అంగీకరించడంతో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం లో జిల్లా అధ్యక్షులు చాంద్ బాష మాట్లా డుతూ ఔట్సోర్సింగ్ క్రింద పనిచేసే ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని , అలా కాని పక్షంలో ఔట్ సోర్సింగ్ కార్పోరేషన్ద్వారా జీతాలు పొందుచున్న వారి క్యాడర్లను బట్టి మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని చాంద్ బాషా ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాష జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కరిముల్లాషాఖాదిరి నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వర రావు నగర శాఖ ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసరెడ్డి, , రాధాకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు

## నిర్లక్ష్యంగా ఉంటే సహించను...ఆగ్రహం వ్యక్తం చేసిన ఫుడ్ కమిషన్ చైర్మన్



వినుకొండ మేజర్ న్యూస్: అడుగడుగునా నిర్లక్ష్యం చేస్తూ పసిపిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పరిస్థితులు అంగన్వాడి కేంద్రాలు , ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్నాయి అని సాక్షాత్తు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ పరిశీలనలో వెలుగు చూసింది. ఈ సంఘటనలకు ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటనలు వినుకొండ నియోజకవర్గం బోల్లపల్లి మండలం లో నెలకొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ ప్రతాపరెడ్డి తన సిబ్బందితో కలిసి గురువారం బోల్లపల్లి మండలంలో ఆకస్మిక తనిఖీ కార్యక్రమం చేపట్టారు. ఎక్కువగా అంగన్వాడీ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించిన చైర్మన్కు కొన్ని సెంటర్లలో నిర్వహణ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు వండి పెట్టే ఆహార పదార్థాలు తయారీ గడువు ముగిసి పురుగు పట్టడం చూసిన చైర్మన్ ప్రతాపరెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు ముఖ్యంగా బొల్లాపల్లి మండలంలోని మూగ చింతలపాలెం గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న 51 నంబర్ అంగన్వాడి సెంటర్ లో పరిశీలించగా వంటకు ఉపయోగించే కందిపప్పు పాడైపోయి పురుగు పెట్టింది అలాగే నూనె ప్యాకెట్లు కూడా గత సంవత్సరం క్రితమే పాడైపోయినట్లు అధికారులు గుర్తించారు దీంతో చైర్మన్ అసహనం వ్యక్తం చేస్తూ సదరు వస్తువులను స్వాధీనం చేసుకొని పరీక్షకు పంపించాల్సిందిగా ఫుడ్ సేఫ్టీ అధికారికి ఆదేశాలు చేశారు అలాగే సెంటరు కు సంబంధించిన సూపర్వైజర్ శ్రీదేవి రికార్డును పరిశీలించగా ఆమె గత మార్చి నెల నుండి సెంటర్కు జరిగినట్లు గుర్తించిన చైర్మన్ ప్రతాపరెడ్డి ఆమెను తక్షణం విధుల నుండి తొలగించేందుకు సంబంధిత అధికారులకు సిఫార్సు చేశారు శ్రీదేవి నిర్వహణలోని మరో సెంటర్ నాయుడుపాలెం గ్రామంలోని అంగన్వాడి అంగన్వాడి సెంటర్ నందు కూడా నూనె ప్యాకెట్లు గడువుతీరి ఉన్నట్లు గుర్తించిన చైర్మన్ శ్రీదేవి పట్ల తీవ్రంగా మండిపడ్డారు నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన ఆమె ఇటువంటి తీవ్రమైన నిర్లక్ష్యానికి పాల్పడ దంతో విష తుల్యామైన ఆహారం తింటే పిల్లల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారు అంటూ నిలదీశారు ఇటువంటి వారు విధులు నిర్వహించేందుకు ఏమాత్రం అర్హులు కాదని కనుక తక్షణం విధుల నుండి తొలగించేందుకు సిఫార్సు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే మూగచింతలపాలెం గ్రామంలోని 51 నంబరు అంగన్వాడి కేంద్రం పక్కన ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేసే చిక్కిలు గత ఏడాది కాలం నాటివన్నీ గుర్తించి ప్రధానోపాధ్యాయురాలు షర్మిలపై మండిపడ్డారు ఉన్నత చదువులు చదివి బాధ్యతాయుతమైన విధి నిర్వహణలో ఉన్న మీరు ఏడాది కాలం నాటి ఆహార పదార్థాలు పిల్లలకు ఎలా పంపిణీ చేస్తారని చైర్మన్ విధుల్లో ఇంత నిర్లక్ష్యం పనికిరాదంటూ ఫలితాలు వీటిని తింటే పిల్లల ప్రాణాలకు హాని కలుగుతుంది కదా అంటూ ప్రశ్నించారు దీనిపై వివరణ కోరుతూ ప్రిన్సిపల్ సభ్యులకు మేము అందజేయాల్సిందిగా సిబ్బందికి ఆదేశించారు అలాగే వెల్లటూరు గ్రామం ఎస్సీ కాలనీ లోగల 76వ నంబర్ అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన చైర్మన్ పిల్లల హాజరు పై అసంతృప్తి వ్యక్తం చేశారు కేవలం ఆరుగురు మాత్రమే హాజరవ్వటంపై సూపర్వైజర్ పద్మజారాణిని ప్రశ్నించారు ఇక్కడి అంగన్వాడి నిర్వహణ తీరుపై సంబంధిత తల్లిదండ్రులను ఫోన్ ద్వారా సంభాషించి వివరాలు తెలుసుకున్న చైర్మన్ సంతృప్తి వ్యక్తం చేశారు అయితే కొన్ని ఆధారాలు పరిశీలన నిమిత్తం సేకరించారు అనంతరం అంగన్వాడి కేంద్రంలో ఫ్యాన్ లేక ఉక్కపోత గురవుతున్నందున ఫ్యాను కొనుగోలు చేయాల్సిందిగా కోరుతూ 2000 రూపాయల నగదును చైర్మన్ ప్రతాపరెడ్డి అంగన్వాడీ కార్యకర్తకు అందజేశారు ఈ సమస్యలు మీ ఎమ్మెల్యే తో పరిష్కరించుకోవాల్సిందిగా చైర్మన్ ప్రతాపరెడ్డి సర్పంచి సూచించగా పలు రకాలుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని గ్రామ సర్పంచ్ సమాధానం చెప్పాడు పలుచోట్ల ఆహార పదార్థాలను చైర్మన్ ప్రతాపరెడ్డి రుచి చూసి అందులో లోటుపాట్లను నిర్వాహకులకు తెలిపారు ఆహార పదార్థాల తయారీ వ్యవహారంలో జాగ్రత్తలు పాటించాల్సిందిగా ఆదేశించారు. తనిఖీల సందర్భంగా బొల్లాపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల విద్యార్థినిలతో మరియు వెల్లటూరు గ్రామంలోని జడ్పీ హైస్కూలు విద్యార్థులతో చైర్మన్ ప్రతాపరెడ్డి నేరుగా సంభాషించా రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు విద్యార్థుల భవిష్యత్తు కోసం రాజీ పడకుండా ఖర్చు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా విద్యార్థులు ప్రయోజన పొందాలని కోరారు ఆహార పదార్థాల విషయంలో ఎటువంటి వినాయకుడు లేకుండా పోషక విలువలతో కూడిన వాటిని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు ఒకవేళ వీటిలో ఏవైనా మార్పులు ఉంటే విద్యార్థులు కోరుకున్నచో వాటి స్థానంలో మరో వెరైటీ వంటకం తయారికి ఆదేశాలు జాయిన్ చేస్తామన్నారు విద్యార్థులు మరింత సాధించడం కోసం ఫోర్ట్ ఫైడ్ రైస్ పేరుతో విటమిన్ విలువలు గల పదార్థాలను బియ్యంతో పాటు పంపిణీ చేస్తున్నామన్నారు దీనివల్ల విద్యార్థులకు శారీరక వెన్నెముక పరిపుష్టితోపాటు మానసిక వికాసానికి దోహదపడుతుందన్నారు వాటిని ఎలా వండి వాచాలో నిర్వాహకులకు వివరించారు విద్యార్థులు వీటన్నిటిని సద్వినియోగం చేసుకుంటూ విద్యా రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు చదువును కాలక్షేపంతో కాకుండా ఇష్టంగా చదవాలని విద్య పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదని అన్నాడు తొలుత వినుకొండ మండలం పరిధిలోని వెంకుపాలెం గ్రామం లోగల ప్రజా పంపిణీ కేంద్రాన్ని చైర్మన్ ప్రతాప్ రెడ్డి సందర్శించారు అక్కడ సరఫరాకు మించి అత్యధికంగా బియ్యం బ్యాగులు దర్శనం ఇవ్వడంతో చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు దీనిపై అడిగిన వివరణకు సంబంధిత డీలర్ నుండి సరైన సమాధానం రాకపోవడంతో నమోదు చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ ఆకస్మిక తనిఖీలలో చైర్మన్ ప్రతాపరెడ్డి తో పాటు రాష్ట్ర ఫుడ్ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ పి సురేష్ డిఎస్ఓ పద్మశ్రీ పిడి మాణిక్యరావు సివిల్ సప్లై జిల్లా మేనేజర్ వరలక్ష్మి, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మీనారాయణ, సిడిపిఓ అనురాధ, వినుకొండ ఎంఈఓ సయ్యద్ ఎమ్మార్వో బి కిరణ్ కుమార్,, బొల్లాపల్లి ఎంఈఓ పార్వతి ,ఎమ్మార్వో దుర్గేష్ ,డీటీలు సిబ్బంది పాల్గొన్నారు



## కార్మికుని కుటుంబ సభ్యులను పరామర్శించిన అసిస్టెంట్ లేబర్ ఇన్స్పెక్టర్ సాయి జ్యోతి

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణం తెలగాపాలెంలో కలకొండ శ్రీరాములు అనే కార్మికుడు ఇటీవల (తాపీమేస్త్రీ)పనిచేస్తూ మూడంతస్తుల భవనం పై నుండి పడి ప్రమాదవశాత్తు దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న పొన్నూరు అసిస్టెంట్ లేబర్ ఇన్స్పెక్టర్ సాయి జ్యోతి శ్రీరాములు కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా సాయి జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వము నుండి ఆర్థిక సహాయం చేయడం జరుగుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పొన్నూరు నియోజక వర్గ అధ్యక్షులు అరేటి రామారావు, తదితరులు పాల్గొన్నారు.